అడల్ట్స్ ఓన్లీ కథ

# పరిమళం

''అమ్మగారూ..'' అన్న పిలుపుకి ''ఎవరూ'' అంది పరిమళ వంట గదిలో నుండే.

ఈ రోజు లక్ష్మి పనిలోకి రాలేదు. బోలెడన్ని అంట్లు, బట్టలు పరిమళను భయపెడుతున్నాయి. ఉదయం నుండి వాంతులతో నీరసంగా ఉంది. రోహిత్ తొందరగా బయటకు వెళ్లిపోతానన్నాడని టిఫిన్ పనిలో పడింది పరిమళ.

''నేను లక్ష్మి కూతురినండి'' అన్న మాటలతో స్టవ్ సిమ్‌లో పెట్టి బయటకు వచ్చింది పరిమళ.

స్కూలు యూనిఫారమ్‌తో రెండు జడలు పైకి కట్టుకొని తెల్లగా, సన్నగా ఉన్న ఒక అమ్మాయి కనిపించింది.

''ఎవరమ్మా నీవు'' మళ్లీ అడిగింది పరిమళ.

''నేను లక్ష్మి కూతురినండీ..మా అమ్మకు జ్వరం వచ్చింది. నన్ను మీకు సహాయం చేయమని పంపింది'' అంది ఆ అమ్మాయి.

అమ్మయ్యా!.. అని ఊపిరి పీల్చుకుంది పరిమళ.

''నీ పేరేంటి?'' అనడిగింది.

''మల్లిక'' అంది నవ్వుతూ.

''పేరుకి తగ్గట్లుగా ఉన్నావు. లక్ష్మికి కూతురుందని తెలుసు కానీ ఎప్పుడూ చూడలేదుగా అందుకని గుర్తుపట్టలేదు. రా లోపలకి'' అంటూనే ''నీకు స్కూల్ లేదా?'' అంది మళ్లీ.

''ఉందండీ. నేను స్కూల్‌కి బయల్దేరాకే అమ్మ మీ ఇంటికి వెళ్లమంది. మీరు గర్భిణి అంట కదా అమ్మగారూ ఇబ్బంది పడతారని పంపించింది'' అంది మల్లిక.

''నీకు అంట్లు తోమడం వచ్చా?'' అంది పరిమళ అనుమానంగా.

''ఓ.... అన్ని పనులు వచ్చు'' అంటూ వంటగదిలో సింక్‌లో ఉన్న అంట్లన్నీ పెరడులోకి చేరవేసింది. అలవాటయిన మనిషిలాగా పరిమళ ఏమీ చెప్పకుండానే చకచకా సింక్ శుభ్రం చేసేసింది.

బాత్‌రూమ్ నుండి బయటకొచ్చిన రోహిత్ ''ఎవరోయ్'' అన్నాడు పరిమళతో మల్లిక వంక చూపిస్తూ.

''లక్ష్మి కూతురట. పేరు మల్లిక. భలే చలాకీగా ఉంది. లక్ష్మికి జ్వరమని నాకు పని సహాయం చేయమని పంపిందట'' అంది పరిమళ.

''పోనీలే, నీకు బాధ తప్పింది. చిన్నపిల్ల కదా నిదానంగా చేయించుకో'' అన్నాడు.

''తొందరగా టిఫిన్ పెట్టెయ్యరా! అయిపోయిందా, లేదా?'' అన్నాడు మళ్లీ.

''ఇదుగో తెస్తున్నా'' అని పెనం మీద దోసె తీసి ప్లేటులో వేసుకొని రోహిత్‌కిచ్చింది. ''చట్నీ తెస్తానుండండీ'' అని రోహిత్ బుగ్గమీద పుట్టుమచ్చను మురిపెంగా తడిమింది.

మరో పావుగంటలో టిఫిన్ చేసి రోహిత్ వెళ్లిపోయాడు.

ఈ అమ్మాయి ఏం చేస్తుందో అని పెరట్లోకి వెళ్లింది. అప్పటికే అంట్లన్నీ కడిగేసి స్టాండులో సర్దేసి చీపురుతో అక్కడ నీట్‌గా కడుగుతోంది.

''టిఫిన్ తిందువు గానీరా మల్లికా'' అంది పరిమళ.

''వద్దమ్మగారూ, నేను అన్నం తినే వచ్చాను. ఇంకా ఏం పని చేయమంటారు? బట్టలు ఉతకనా?'' అంది మల్లిక.


''మీ అమ్మ రేపు వచ్చినాక ఉతుకుతుందిలే. ఇల్లు ఊడ్చి పెట్టు'' అంది పరిమళ.

''సరేనండీ'' అంటూ శుభ్రంగా సర్దుకుంటూ ఊడ్చింది.

పరిమళకు మల్లిక బాగా నచ్చేసింది కాసేపట్లోనే. మెచ్చుకుంది కూడా.

''సాయంత్రం వస్తానమ్మగారూ. వెళ్లనా?'' అంది మల్లిక.

''సరే''నని నాలుగు దోసెలు వేసి బాక్సులో పెట్టి మల్లిక చేతికిచ్చింది పరిమళ.



కె. వి. సుమలత

సాయంత్రం 4 గంటలకల్లా మల్లిక వచ్చేసింది.

''లక్ష్మికెలా ఉంది?'' అన్న పరిమళ ప్రశ్నకు వెంటనే ''జ్వరం తగ్గలేదమ్మగారూ. మా నాన్న ఈ పూట పని నుండి వచ్చాక హాస్పిటల్‌కి తీసుకు వెళ్తానన్నాడు'' అంది మల్లిక.

పరిమళ పెళ్లయి వచ్చినప్పటి నుండి లక్ష్మి పని చేస్తోంది. పరిమళకు నెల తప్పినప్పటి నుండి కాలు క్రింద పెట్టనివ్వకుండా ఇంటికి పెద్ద దిక్కులాగా అన్ని పనులు తనే చేస్తోంది. అందుకే లక్ష్మికి జ్వరమంటే ఎలాగో అనిపిస్తోంది పరిమళకు.

''సరే డబ్బులు అవసరమయితే తీసుకువెళ్లు'' అంది పరిమళ, మల్లికతో.

## దటీజ్ శ్రియ!

విక్రమ్ హీరోగా నిర్మాణమవుతున్న 'మల్లన్న' సినిమా కోసం సెట్లోకి వచ్చిన తర్వాత ఇప్పుడు కిస్సింగ్ సీన్ వుందని దర్శకుడు చెప్పగానే శ్రియ ఒక్కసారిగా ఫైరైపోయి ఇలాంటి సీన్ చేయనని ఠక్కున సెట్లోంచి వెళ్లిపోయిందిట. రెండోసారి కూడా దర్శకుడు అడిగినా ఫలితం లేకపోయిందిట. అయితే అసలు సంగతేంటంటే- ఆల్రెడీ శ్రియ ఆ సినిమా కోసం ఓ కిస్సింగ్ సీన్ చేసిందనీ, కాకపోతే షాట్ సరిగ్గా లేదని మరో టేక్ తీసుకుందామని డైరెక్టర్ అంటే కుదరదని శ్రియ చెప్పిందనీ చెన్నయ్ సినీవర్గాలు చెబుతున్నాయి. మొత్తానికి మరోసారి వార్తల్లోకి వచ్చింది శ్రియ.



''మరుసటి రోజు కూడా మల్లికే వచ్చింది. లక్ష్మికి వైరల్ ఫీవర్ అని మం దులు ఇచ్చారట డాక్టర్.

''అయ్యో! నీకు స్కూలు ఉందిగా'' అంది పరిమళ.

''లేదమ్మగారూ ఈ రోజు నుండి సెలవులు, ఫర్వాలేదు''

అలా వారం రోజులు మల్లినే పనిలోకొచ్చింది. వారం అయ్యాక ''అమ్మగారూ! రేపటి నుండి మా అమ్మ పనిలోకొస్తుంది'' అంది మల్లిక.

ఒక్కసారిగా దిగులు వేసింది పరిమళకు. మల్లిక చకచకా పని చేస్తూనే, స్కూలు కబుర్లు చెబుతూ పరిమళను నవ్విస్తుంది. అలాంటిది రేపటి నుండి రాను అనుకుంటే ఏంటోగా అనిపించింది.

ఆ మాటే మల్లికతో అంటే ''అమ్మగారూ, నాకు కూడా అలాగే ఉందండీ. హోమ్‌వర్క్ అవ్వగానే సాయంత్రం పూట వస్తాలెండి'' అని చెప్పింది. ఆరిందాలాగా.

ప్రతీరోజు మల్లిక సాయంత్రం పూట ఏదో ఒక సమయంలో వచ్చి పరిమళతో కబుర్లు చెబుతుండేది. మొదట్లో రోహిత్ ఎదురుగా బిడియంగా ఉన్నా తరువాత తరువాత మామూలుగానే ఉండేది. అప్పుడప్పుడు పరిమళ నీరసంగా పడుకుంటే రోహిత్‌కి టీ కూడా పెట్టిచ్చేది. వాళ్ల ఇంట్లో పిల్లలాగా కలిసిపోయింది మల్లిక.

మార్చిలో పదవ తరగతి పరీక్షలు రాశాక ఎక్కువ సమయం పరిమళ దగ్గరే ఉండేది మల్లిక. మల్లిక పనిలోనే కాదు చదువులో కూడా ఫస్టే.

పరిమళకు 9వ నెల వచ్చేసింది. మరో రెండు రోజులలో డెలివరీకి తీసుకువెళ్లడానికి వాళ్ల అమ్మ, నాన్న వస్తున్నారు.

రోహిత్‌కి, పరిమళకు వివాహమయి రెండవ సంవత్సరం. పెద్దలు కుదిర్చినదే అయినా ప్రేమజంటలా చాలా అన్యోన్యంగా ఉంటారు. అప్పుడప్పుడు చిలిపి తగాదాలే తప్ప అభిప్రాయ భేదాలేమీ వారి మధ్య లేవు. వారిద్దరి ప్రేమ ఫలం పరిమళ కడుపులో పెరుగుతున్నప్పటి నుండి పరిమళంటే మరింత అపురూపంగా రోహిత్‌కి కనబడుతుంది.

రోహిత్‌ని వదిలి డెలివరీకి పుట్టింటికి వెళ్లాలంటే పరిమళకు కూడా కష్టంగానే ఉంది. వేవిళ్లతో అవస్థ పడుతుందని ఇటు అమ్మగారు అటు అత్తగారు రమ్మన్నా రోహిత్‌ని వదిలి వెళ్లలేదు. అటువంటిది మొదటి కానుపు పుట్టింట్లో పోసుకోవాలంటున్నారని వెళ్లడానికి ఒప్పుకుంది.

అనుకున్నట్లుగానే పరిమళ అమ్మగారు శ్రీమంతపు వేడుకలు జరిపించి పరిమళను తీసుకువెళ్లారు.

వెళ్లే ముందు రోహిత్‌కి బోలెడన్ని జాగ్రత్తలు చెప్పింది. అలాగే లక్ష్మిని పని మానెయ్యకుండా రోజూ రమ్మని, మల్లికను రోహిత్‌కి వంట పనిలో సహాయం చేయమని మరీ మరీ చెప్పి వెళ్లింది.

టెన్త్ రిజల్ట్స్ వచ్చినపుడు మల్లిక ఫస్ట్‌క్లాస్‌లో పాసయిందని రోహిత్ ఫోన్ చేసి చెప్పాడు పరిమళకు. పరిమళ ''కంగ్రాచ్యులేషన్స్' చెప్పింది మల్లికకు. అలాగే ''కాలేజ్‌లో జాయిన్ అవ్వు. మేము నీకు సహాయం చేస్తాం'' అని కూడా చెప్పింది.

ఒక శుభముహూర్తాన పరిమళ ఆడపిల్లను ప్రసవించింది. రోహిత్ పాపను చూసి మురిసిపోయాడు.

''అచ్చు మీలాగానే ఉంది కదూ'' అంది పరిమళ.

''అవును'' అన్నాడు గర్వంగా.

''కానీ నాకెంతో ఇష్టమైన మీ పుట్టుమచ్చ పాపకు రాలేదు'' అంది కినుకగా.


''పోనీలే, ఈసారి బాబు పుడితే వస్తుందిలే'' అన్నాడు రోహిత్ చిలిపిగా.

''మిమ్మల్ని..'' అంటూ మాటలు మింగేసింది చిరుకోపంతో.

పాపకి 3వ నెల రాగానే రోహిత్‌కి వంటకు ఇబ్బంది అవుతుందని ఎవరు చెప్పినా వినకుండా పుట్టింటి నుండి రోహిత్‌తో వచ్చేసింది.

మల్లిక కాలేజ్‌లో జాయిన్ అయింది. ఇదివరకటిలాగా తరచూగా రావడం లేదు. వచ్చినా పాపతో ఆడుకొని వెళ్లిపోతుంది. గలగలా మాట్లాడే మల్లికలో గాంభీర్యం చోటు చేసుకోవడం పరిమళ గమనించింది. కాలేజ్‌లో చేరడం వల్ల వచ్చిన మార్పు అయి ఉండవచ్చు అనుకుని పెద్దగా పట్టించుకోలేదు.

ఒకరోజు లక్ష్మి పనిలోకి రావడమే బావురుమని ఏడ్చింది. ''ఏమయింది లక్ష్మి చెప్పు'' అని కంగారుగా అడిగింది పరిమళ.




లక్ష్మి చెప్పిన సమాధానం విని నిశ్చేష్టురాలయింది పరిమళ. 3 నెలల నుండి మల్లికకు నెలసరి రావడం లేదట. భోజనం సరిగ్గా చేయడం లేదట. ఎవరితో పెద్దగా మాట్లాడకుండా మౌనంగా ఉంటుందట. బలహీనంగా ఉంటుందని పాలు, పళ్లు ఇస్తున్నా తినడం లేదట. రెండు రోజుల నుండి వాంతులవుతున్నాయని హాస్పిటల్‌కు తీసుకెళ్తే నెల తప్పింది. 3వ నెల అని చెప్పారట.

లక్ష్మికి గుండె ఆగినంత పనయిందంట. వాళ్లాయనకు తెలిస్తే పిల్లను చంపేస్తాడని చెప్పలేదట.

మల్లికను బతిమాలుతూ ''ఎవరో చెప్పమ్మా'' అని అడిగితే చెప్పడం లేదట. ఏం చెయ్యాలో పాలుపోవడం లేదమ్మగారూ అంటూ ఏడుస్తోంది లక్ష్మి.

''నేను అడిగి తెలుసుకుంటాను. నీవు మల్లికను తీసుకురా'' అని పంపించింది పరిమళ.

కాసేపటికే మల్లికను తీసుకు వచ్చింది లక్ష్మి.

'అమాయకంగా మల్లెపూవులా ఉన్న ఈ పసిది ఎవరి దురాగతానికి లోనయిందో' అనుకుంది పరిమళ మల్లికను చూసి.

లాలనగా అన్ని రకాలుగా పరిమళ మల్లికను ప్రశ్నించింది. కానీ ఏ ఒక్క జవాబు రాబట్టలేకపోయింది.

''పెళ్లి చేసే బాధ్యత నాది. నీవు ఎవరిని ప్రేమించినా సరే చెప్పు'' అని బతిమాలింది.

''నన్ను వదిలెయ్యండమ్మా'' అని హృదయవిదారకంగా ఏడ్చేసింది మల్లిక.

ఇక లాభం లేదని మల్లికకి అబార్షన్ చేయిద్దాం అని లక్ష్మికి చెప్పింది పరిమళ. లక్ష్మి ఒప్పుకొని మల్లికను తీసుకొని ఇంటికి వెళ్లిపోయింది.

రోహిత్ వచ్చాక మల్లిక విషయం చెప్పింది పరిమళ. ''ఎవరో చెప్పిందా?'' అన్నాడు ఆదుర్దాగా.

''ససేమిరా చెప్పడం లేదు'' అంది.

''అబార్షన్ చేయించడం మంచిది'' అన్నాడు రోహిత్.

''రేపుదయం హాస్పిటల్‌కి తీసుకువెళ్తాము'' అంది.

మరునాడు ఉదయం హాస్పిటల్‌కు మల్లికను తీసుకువెళ్లారు. డాక్టర్ పరీక్ష చేశాక ''అబార్షన్‌కు వీలు పడదు. శిశువు ఎదిగింది. తల్లి ప్రాణానికే ముప్పు వస్తుంది. చిన్న వయసు. ఎట్టి పరిస్థితులలో అబార్షన్ చేయడం తగదు'' అని చెప్పింది.

ఏం చెయ్యాలో పాలుపోక ఇంటికి వచ్చేశారు అక్కడి నుండి. ''తొందరపడి ఎటువంటి అఘాయిత్యం తలపెట్టవద్దు. ఏదో ఒకటి ఆలోచిద్దాం'' అని పరిమళ లక్ష్మికి చెప్పింది వెళ్లే ముందు.

ఈ సమస్యకు పరిష్కారం చెప్పమని రోహిత్‌ని అడిగినా ''నాకేం తెలియడం లేదు'' అని చెప్పాడు. ఎందుకో శ్రద్ధ కనబరచడం లేదనిపించింది పరిమళకు అతడి వైఖరి.

ఆ సాయంత్రం, మరునాడు ఉదయం కూడా లక్ష్మి రాలేదు. సాయంకాలం దాకా చూసి పరిమళే- లక్ష్మి ఇల్లు వెతుక్కుంటూ వెళ్లింది.

ఆ ఇంట్లో శ్మశాన వైరాగ్యం చోటుచేసుకున్నట్లుంది. లక్ష్మి, వాళ్లాయన రంగయ్య, మల్లిక ముగ్గురూ మూడు మూలల్లో కూర్చుని ఏడుస్తున్నారు. మల్లిక సంగతి తెలిసి రంగయ్య పిల్లను చావబాదాడట. అయినా నోరు తెరచి ఏమీ చెప్పలేదట.

''అమ్మగారూ! కూటికి లేకపోయినా గుణానికి పేదవాళ్లం కాదు మేము. ఇది ఇలాంటి పని చేసిందంటే నమ్మలేకపోతున్నాము. ఎవడయినా సరే ఈడ్చుకొచ్చి పెళ్లిచేస్తానంటే చెప్పడం లేదు. పరువు పోయాక బతకడం దండగ. ఏదయినా మింగి చచ్చిపోతాం అందరం'' అన్నాడు రంగయ్య పరిమళతో.

పరిమళకు ఒక ఆలోచన వచ్చింది. మల్లికను మా పుట్టింటికి పంపించి ప్రసవించేదాకా అక్కడ ఉంచుదాం. ఈలోగా నిదానంగా తెలుసుకొని ఏం చేయాలో ఆలోచిద్దాం అని వాళ్లకు చెప్పింది.

ఇది వాళ్లకు కూడా నచ్చింది కానీ మా వల్ల 'మీకెందుకమ్మా కష్టం మీ ఋణం ఎలా తీర్చుకుంటామమ్మా' అన్నారిరువురు.

''అదేం లేదు. కష్టం ఎవరిదయినా ఒకటే'' అంటూ లేచి నిలబడింది పరిమళ.

''రేపుదయం మనం మా అమ్మగారింటికి వెళ్దాం సిద్ధంగా ఉండండి ఈలోగా మీరు తొందరపడి ప్రాణాల మీదకు తెచ్చుకోద్దు'' అని చెప్పి వెళ్లింది పరిమళ.


జరిగినదంతా రోహిత్‌కి చెప్పింది పరిమళ.

''నీ ఇష్టం'' అన్నాడు ముభావంగా.

తెల్లవారాక మల్లికను తీసుకొని పరిమళ వాళ్ల పుట్టింటికి వెళ్లారు. అన్ని విషయాలు వాళ్ల అమ్మగార్కి చెప్పింది పరిమళ. ఆవిడ చాలా మంచి వ్యక్తి. పరిస్థితిని అర్థం చేసుకొని ''అంతా నాకొదిలేసి నిశ్చింతగా ఉండండి'' అని లక్ష్మి, రంగ

## షారుఖ్‌తో మళ్లీ ఐశ్వర్య

**అప్పట్లో సల్మాన్ ఖాన్‌కి కాస్త 'దగ్గర' ఫ్రెండు ఐశ్వర్య అని అందరికీ తెలుసు. అదే సమయంలో షారుఖ్-సల్మాన్‌ల నడుమ చిన్న కోల్డ్ వార్ లాంటిది నడుస్తోంది. అందుకని కొత్తగా షారుఖ్‌తో ఏ సినిమానీ ఒప్పుకోలేదు ఐశ్వర్య. కానీ పరిస్థితి మారిందిప్పుడు. ఆమె ఇప్పుడు అభిషేక్ భార్య. పైగా పెళ్లయిన హీరోయిన్లలో బిజీ బిజీ స్టార్. షారుఖ్‌తో కలిసి నటించడానికి తనకెలాంటి అభ్యంతరం లేదని ఇటీవలే సెలవిచ్చింది ఐశ్వర్య. త్వరలోనే ఐశ్వర్య-షారుఖ్‌ల కాంబినేషన్‌లో సినిమా రావచ్చని బాలీవుడ్ లేటెస్ట్ న్యూస్.**



య్యలకు చెప్పారు.

మల్లికను మెడికల్ చెకప్‌కి హాస్పిటల్‌కు తీసుకువెళ్లమని, అవసరమయితే తనకు ఫోన్ చేయమని పరిమళ వాళ్ల అమ్మగార్కి చెప్పింది.

ఆవిడ సరే నన్నారు. ముగ్గురూ కుదుటపడ్డట్లుగా ఇంటికి తిరుగు ముఖం పట్టారు.

అప్పుడప్పుడు లక్ష్మి, రంగయ్య వెళ్లి కూతురిని చూసి వస్తున్నారు.

మల్లికకు నెలలు నిండాయి. ఒక రోజు పరిమళకు వాళ్ల అమ్మగారు ''మల్లికను హాస్పిటల్‌లో జాయిన్ చేశాము. అర్జెంటుగా రమ్మని'' ఫోన్ చేశారు.

లక్ష్మి, రంగయ్యలకు కబురు చేసి పరిమళ కూడా బయలుదేరింది ఊరు వెళ్లడానికి.

''పాప ఎందుకు..? హాస్పిటల్‌కే కదా మీరు వెళ్లేది. నేను చూసుకుంటాను ఇక్కడ ఉండ నివ్వు'' అన్నాడు రోహిత్.

అది కూడా నిజమే అనిపించి పాప గురించిన జాగ్రత్తలు రోహిత్‌కు అప్పజెప్పి వాళ్లతో ఊరు వెళ్లింది పరిమళ.

పరిమళ వాళ్ల అమ్మానాన్నగార్లు హాస్పిటల్ బయట బిక్కమొహాలతో కూర్చున్నారు. వీళ్ల కోసం ఎదురుచూస్తూ పరిమళ వెళ్లగానే వాళ్ల అమ్మగారు విడిగా పిలిచి ''మల్లిక పరిస్థితి సీరియస్‌గా ఉందని ఆపరేషన్ థియేటర్‌లోకి తీసుకెళ్లారు. తల్లో, పిల్లో ఒక్కరే బ్రతుకుతారంటున్నారు'' అని చెప్పారు.


పరిమళ డ్యాక్టర్ దగ్గరకు వెళ్తే ''శిశువు అడ్డం తిరిగింది. అమ్మాయి చాలా నీరసంగా ఉంది. చిన్న వయసు కదా కానుపు కష్టం. నమ్మకం చెప్పలేము'' అన్నారు.

కొన్ని గంటల పోరాటం తరువాత థియేటర్ నుండి పసిపాప ఏడుపు వినిపించి అందరి ముఖాలు విప్పారాయి. అంతలోనే డ్యాక్టర్ గారు బయటకు వచ్చి ''సారీ, తల్లిని బ్రతికించలేకపోయాము. ఎంత కష్టపడినా ప్రయోజనం లేకపోయింది'' అన్నారు విషణ్ణవదనంతో.

లక్ష్మి, రంగయ్య ఒక్కసారిగా ఘొల్లుమన్నారు. పరిమళ తల్లి కూడా 'పిల్ల చాలా మంచిది. ఇంట్లో పిల్లలాగా కలిసిపోయింది. అప్పుడే నూరేళ్లు నిండిపోయాయి' అని కళ్లనీళ్లు పెట్టుకున్నారు. పరిమళ కూడా దుఃఖాన్ని ఆపుకోలేకపోయింది.

ఎవరి ఏడుపులు మల్లికను తిరిగి తీసుకురాలేకపోయాయి.

పరిమళ వాళ్ల అమ్మగారు ''వాపు




తనకు ముందే తెలిసినట్లు మల్లికను హాస్పిటల్‌కు తీసుకువచ్చే ముందు తనకేదయినా జరిగితే నీకు ఈ ఉత్తరం ఇవ్వమని ఇచ్చింది'' అంటూ ఒక కవరు ఇచ్చారు పరిమళకు.

గబగబా కవరు చించి ఉత్తరం చదివిన పరిమళకు కాళ్లక్రింద భూమి కదిలిపోయినట్లయింది. మౌనంగా ఉండి పోయిందలా...

నర్సు స్నానం చేయించి తీసుకువచ్చిన బాబు ఏడుపుకి స్పృహలోకి వచ్చింది. బాబుని అందుకుంది. బుగ్గమీద పుట్టుమచ్చతో చాలా అందంగా ఉన్నాడు. వాడి బుగ్గను ఒకసారి తడిమి గుండెలకు హత్తుకుంది.

లక్ష్మి, రంగయ్యలకు జరగవలసిన కార్యక్రమాలు జరిపించుకుని మీరు రండి నేను బాబును తీసుకొని వెళ్లిపోతున్నాను అని చెప్పి పరిమళ అక్కడి నుండి ఇంటికి బయల్దేరింది.

పాపను ఆడిస్తున్న రోహిత్ చేతుల్లో బాబును, లెటరుని పెట్టి పాపను ఎత్తుకుంది పరిమళ.

బుగ్గన పుట్టుమచ్చతో ఉన్న బాబుని చూడగానే గతుక్కుమని రోహిత్ లెటర్ తీసి చదివాడు. చదవడం పూర్తిచేశాక తల క్రిందకు వాల్చి బాబునే చూడసాగాడు.

''పాప పుట్టిందని ఫ్రెండ్స్ పార్టీ అడిగారు. మందు కాస్త ఎక్కువయి మత్తులో...'' అంటూ ఏదో చెప్పబోతున్న రోహిత్‌ని మధ్యలోనే ఆపేసింది పరిమళ.

''మీ నుండి ఎటువంటి సంజాయిషీలు నేను వినను. అదే మీకు నేను విధించే శిక్ష. వయసులో చిన్నదయినా నా కాపురం కూలిపోకూడదని ఎన్నో అవమానాలు, కష్టాలు ఎదుర్కొని వయసుకి మించిన ఔదార్యం చూపించింది మల్లిక. నేను మీతో కలసి ఆ బిడ్డను పెంచకపోతే అర్థాంతరంగా ముగిసిన తన జీవితానికే అర్థం ఉండదు. ఈ రోజు నుండి మనకిద్దరు పిల్లలు. బాబు మన బిడ్డగానే పెరుగుతాడు. నేను మల్లికకు చేయగలిగిన న్యాయం ఇదొక్కటే'' అంటున్న పరిమళను చూడటానికి కూడా రోహిత్‌కి ధైర్యం చాలలేదు.

మంచితనం మూర్తీభవించిన పరిమళ మాటలు మానవత్వ పరిమళాలుగా అతడిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

☆

## మనీషా ఆశ!

దాదాపు దశాబ్దం క్రితం నిర్మాణం మొదలై నత్తనడకన పూర్తయిన 'మెహబూబా' అనే సినిమా ఈ ఏడాది విడుదలకు నోచుకుంటోందిట. ఇందులో సంజయ్ దత్-మనీషా కొయిరాలా హీరోహీరోయిన్లు. ప్రస్తుతం హీరోయిన్‌గా తెరమరుగై ఐటమ్ నంబర్లు చేయడానికి సైతం వెనకాడని మనీషా కెరీర్‌కి ఈ సినిమా విడుదల ఎలాంటి మేలు చేస్తుందో చూడాలి. నలభైల్లోకి అడుగుపెడుతున్న మనీషా ఇంకా హీరోయిన్‌గా రాణించాలని ఆశించడం కొంచెం అత్యాశే అయినా 'మెహబూబా' జాతకం ఆమె జాతకానికి మంచి చేయాలనే అనుకుందాం.

